గ్రాండ్ ఫెస్టివల్ చాలెంజ్‌లో
పాలమూరుకురెం డోస్థానం

- రవాణాశాఖ మంత్రి చేతుల మీదుగా అవార్డు అందుకున్న ఆర్‌ఎం శ్రీదేవి

మంత్రి పొన్నం ప్రభాకర్ చేతులమీదుగా అవార్డు అందుకుంటున్న ఆర్‌ఎం శ్రీదేవి

మహబూబ్‌నగర్ టౌన్, మార్చి 7 : రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ(టీఎస్ఆర్‌టీసీ) నిర్వహించిన గ్రాండ్ ఫెస్టివల్ చాలెంజ్ 2023-24లో రాష్ట్రస్థాయిలో మహబూబ్‌నగర్ రీజియన్ రెండోస్థానంలో నిలిచింది. గురువారం ఆర్టీసీ భవన్‌లో జరిగిన అవార్డుల ప్రధానోత్సవంలో రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఆర్టీసీ ఎండీ సజ్జనార్ చేతుల మీదుగా రూ.75వేల నగదు, అవార్డును మహబూబ్‌నగర్ ఆర్‌ఎం శ్రీదేవి అందుకున్నారు. అదేవిధంగా డిప్యూటీ ఆర్‌ఎంలు బాలూనాయక్, శ్యామలతోపాటు డిపో మేనేజర్లు సుజాత(మహబూబ్‌నగర్), సుధ(నారాయణపేట), ప్రసాద్(అచ్చంపేట), ఉమాశంకర్(కొల్లాపూర్), శ్రీకాంత్(కల్వకుర్తి), దేవరాజ్(నాగర్‌కర్నూల్), వేణుగోపాల్(వనపర్తి), మంజుల(గద్వాల), ఉష(షాద్‌నగర్)కు ప్రశంసాపత్రాలను అందజేశారు.

శ్రీశైలంలో శివరాత్రి శోభ

- ఉత్సవాలకు లక్షలాదిగా వచ్చిన భక్తులు
- క్యూలైన్లలో భక్తుల కష్టాలు
- ఆదిదంపతులకు పట్టు వస్త్రాలు సమర్పించిన ఏపీ డిప్యూటీ సీఎం

దర్శనానికి క్యూలో బారులుతీరిన భక్తులు

శ్రీశైలం, మార్చి 7: శ్రీశైల మహా క్షేత్రంలో మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు జోరుగా సాగుతున్నాయి. గురువారం శివరాత్రి పర్వదినం కావడంతో మల్లన్నను దర్శించుకునేందుకు దేశం నలుమూలల నుంచి లక్షలాదిగా యాత్రికులు తరలివచ్చారు. అర్ధరాత్రి దాటిన తరువాత నుంచి పాతాళగంగ వద్ద జల్లు స్నానాలు చేసుకొని దర్శనాల కోసం గంటల తరబడి క్యూకాంప్లెక్స్‌లలో వేచిఉన్నారు. టైం స్లాట్స్ ప్రకారం నిర్ణీత క్యూలైన్ల ద్వారానే దర్శనాలకుఅ నుమతించారు.

మల్లన్నను దర్శించుకున్న శ్రీశైలం పీఠాధిపతి

జ్యోతిర్లింగము, శక్తిపీఠము ఒకేచోట వెలసిన మహిమాన్విత క్షేత్రమే శ్రీశైలం అని శ్రీశైల జగద్గురు పీఠాధిపతి చెన్నసిద్ధరామ శివాచార్య మహాస్వామి అన్నారు. గురువారం ఉదయం క్షేత్రానికి వచ్చారు. ఈవో పెద్ది రాజుతోపాటు అర్చకులు వేదపండితులు బిల్వమాలధారణం చేసి ఘనంగా స్వాగతం పలికారు. ఉభయ ఆలయాలతోపాటు పరివార దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు.

దేవస్థానానికి పచ్చళ్ల విరాళం

శ్రీశైల దేవస్థానంలో భక్తులకు అన్నదానానికి పచ్చళ్ళను విరాళం ఇచ్చారు. గురువారం గుంటూరు చిర్రావూరికి చెందిన విజయ ప్రొడక్షన్‌కు కాటూరి రాము 2,040 కేజీల పచ్చళ్లను శ్రీశైల నియోజకవర్గ శాసనసభ్యులు శిల్పాచక్రపాణి రెడ్డి, ఈవోకు అందించారు.

ఆదిదంపతులకు పట్టువస్త్రాల సమర్పణ

శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామిఅమ్మవార్లకు గురువారం సాయంత్రం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ దంపతులు పట్టుపస్త్రాలు సమర్పించారు. కార్యక్రమంలో ట్రస్ట్‌బోర్డ్ చైర్మన్ దంపతులు, ఈవో పెద్దిరాజు దంపతులు ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు తోపాటు అధికారులు, ప్రధాన అర్చకులు వీరయ్యస్వామి మార్కండేయశర్మ పాల్గొన్నారు. ప్రధాన ద్వారం వద్ద స్వాగతం పలికి స్వామిఅమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేయించి పట్టు వస్త్రాలను సమర్పించారు.

ఘనంగా భ్రమరాంబిక అమ్మవారి బోనాలు

బోనాలుతీ సుకెళ్తున్న మహిళలు

లింగాల, మార్చి 7: మండలంలోని కొత్తకుంటపల్లిలో గురువారం భ్రమరాంబిక అమ్మవారి బోనాలు ఘనంగా నిర్వహించారు. ప్రతి యేటా మహాశివరాత్రి ఉత్సవాలలో భాగంగా శివస్వాములు గ్రామానికి తూర్పు దిశలో ఉన్న నర్మదేశ్వర ఆలయంలో కొలువుదీరిన అమ్మవారికి బోనాలు సమర్పించుకుంటారు. కార్యక్రమంలో గురుస్వాములు పర్వతాలు, శ్రీనివాసులు, వెంకటయ్య, ఆంజనేయులు, మహిళలుపాల్గొన్నారు.

గుండాలలో బ్రహ్మోత్సవాలు ప్రారంభం

వెల్దండ, మార్చి 7 : మరో దక్షిణకాశీగా ప్రసిద్ధిగాంచిన గుండాల అంబరామలింగేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు గురువారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా శివ, పార్వతులను ఆలయ అర్చకులు అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వెల్దండ సీఐ విష్ణువర్ధన్‌రెడ్డి, ఎస్సై రవి స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.

'రైతునేస్తంతోఉప యోగం లేదు'

- రైతు సేవా సంఘం అధ్యక్షుడు గోవర్ధన్‌రెడ్డి

కల్వకుర్తి, మార్చి 7 : రాష్ట్ర ప్రభుత్వం రూ.97కోట్లతో ఎంపిక చేసిన రైతువేదికల్లో చేపట్టిన రైతునేస్తం కార్యక్రమంతో రైతులకు ఎలాంటి ఉపయోగం ఉండదని రైతు సేవా సంఘం అధ్యక్షుడు గోవర్ధన్‌రెడ్డి అన్నారు. మూడు నెలలకు ఒకసారి వ్యవసాయాధికారులు రైతు నేస్తం ప్రోగ్రాంలు ఏర్పాటు చేస్తే ఆ కార్యక్రమాలు తిలకించడానికి రైతులు హాజరయ్యే అవకాశాలు చాలా తక్కువగా ఉంటాయని పేర్కొన్నారు. రైతులు ఇప్పటికే కూలీల కొరతతో ఇబ్బందులు పడుతున్నారని, ఏ ఒక్క పంటకు గిట్టుబాటు ధర రావడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ రంగ సంస్థ విజయ డెయిరీకి పాలు పోస్తున్న రైతులకు రెండు నెలల నుంచి బిల్లులు చెల్లించడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. భూగర్భ జలాలు అడుగంటి పంటలు ఎండిపోతున్నాయని, సాగునీటి ప్రాజెక్టులు ఏ ఒక్కటీ పూర్తి కాలేదని వాపోయారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పక్కన బెట్టి కమీషన్ల కోసం రైతులకు అవసరం లేని పథకాలను అమలు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రైతులకు అవసరమైన సలహాలు, సూచనలను వ్యవసాయాధికారులు, శాస్త్రవేత్తలు, పశు వైద్యాధికారులు సోషల్ మీడియా, ఎలక్ట్రానికి, ప్రింట్ మీడియా ద్వారా అందజేస్తున్నారని గుర్తు చేశారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED
★త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-311802-All

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా వివాదించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

ప్రజాస్వామ్యంలో ఓటు విలువైనది

- పార్లమెంట్ ఎన్నికల్లో మహిళా ఓటింగ్ శాతం పెరగాలి
- కలెక్టర్ ఉదయ్‌కుమార్

సమావేశంలో మాట్లాడుతున్నకలె క్టర్ఉ దయ్‌కుమార్

నాగర్‌కర్నూల్, మార్చి 7: ప్రజాస్వామ్యంలో ఓటు అత్యంత విలువైనదని, రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో జిల్లాలో మహిళా ఓటర్ల శాతం మరింత పెరగాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఉదయ్‌కుమార్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని లిటిల్ ఫ్లవర్ ఉన్నత పాఠశాల మైదానంలో మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా ఓటర్ల చైతన్య కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన రంగోలి, ముగ్గుల పోటీల కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. జిల్లాలో వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో 84 శాతం ఓట్లు పోలవ్వాలన్న లక్ష్యాన్ని కలెక్టర్ నిర్దేశించారు. స్వేచ్ఛాయుత వాతావరణంలో నిష్పక్షపాతంగా ఓటింగ్ ప్రక్రియకు జిల్లా యంత్రాంగం పటిష్ట చర్యలు తీసుకుంటుందన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో జిల్లాలో 83శాతం పోలింగ్ నమోదై రాష్ట్రస్థాయిలో మొదటి స్థానంలో నిలిచిందని, గత పార్లమెంట్ ఎన్నికల్లో మాత్రం 62 శాతానికి దాటలేదని, ఈ పార్లమెంట్ ఎన్నికల్లో కూడా 83 శాతానికి చేరుకునేలా కృషి చేయాలని మహిళా సంఘాలకు కలెక్టర్ పిలుపునిచ్చారు. స్పష్టమైన పారదర్శకమైన ఓటరు జాబితా రూపకల్పనకు కృషి చేశామన్నారు. ఏ కార్యక్రమం విజయవంతం కావాలన్నా మహిళ ప్రధానపాత్ర పోషిస్తుందని, ఈ మేరకు మహిళా ఓటర్లు ఓటింగ్ ప్రక్రియలో పాల్గొని మంచి నాయకుడిని ఎన్నుకోవాలన్నారు. 18 ఏండ్లు దాటిన యువత ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఓటరుగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. భారత రాజ్యాంగం కల్పించిన ఓటుహక్కును ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలన్నారు. స్వీప్ రాష్ట్రస్థాయి నోడల్ అధికారి భవాని శంకర్ మాట్లాడుతూ ఓటు హక్కును మహిళలు అధిక సంఖ్యలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఓటు హక్కును ప్రతి ఒక్కరూ వినియోగించుకునేలా అవగాహన కార్యక్రమాలు విరివిగా నిర్వహించాలని సూచించారు. రంగోళి ముగ్గుల పోటీల్లో గెలుపొందిన ముగ్గురికి బహుమతులను కలెక్టర్ ప్రదానం చేశారు. మొదటి బహుమతి శ్వేత, రెండో బహుమతి రేవతి, మూడో బహుమతిని సల్మా గెలుపొందారు. అనంతరం స్వయం సహాయక మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేక్‌ను కట్ చేసి, మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఓటు హక్కు వినియోగించుకుంటామని మహిళలచే ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో జిల్లాస్థాయి స్వీప్ నోడల్ అధికారి చిన్నోబులేషు, లీడ్ బ్యాంక్ మేనేజర్ కౌశల్‌కిషోర్ పాండే, మున్సిపల్ కమిషనర్ నరేశ్, మెప్మా మేనేజర్ శ్వేత, డీపీఎం అరుణదేవి, మహిళా సంఘాల నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

మహిళా అక్షరాస్యత పెరగాలి

నాగర్‌కర్నూల్, మార్చి 7: మహిళలు అక్షరాస్యత సాధించడంతోపాటు అన్ని రంగాల్లో రాణించాలని కలెక్టర్ ఉదయ్‌కుమార్ అన్నారు. గురువారం నాగర్‌కర్నూల్ జెడ్పీహెచ్‌ఎస్ బాలుర పాఠశాల క్రీడా మైదానంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. జిల్లా మహిళలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

జిల్లాలో మహిళా అక్షరాస్యత తక్కువగా ఉందని, అది రాష్ట్రస్థాయిలో చివరి నుంచి రెండో స్థానం లో ఉందన్నారు. మహిళా అక్షరాస్యత శాతాన్ని పెంపొందించేందుకు ప్రత్యేక కార్యక్రమాన్ని రూపొందించాలని, మహిళా సంఘాలలోని నిరక్షరాస్యత మహిళలను గుర్తించి, అక్షరాస్యులుగా తీర్చిదిద్దే బాధ్యతను మహిళా సంఘాల సభ్యులు తీసుకోవాలన్నారు. రానున్న వేసవిలో పాఠశాలల విద్యార్థులచే నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దే కార్యక్రమాన్ని అమలు చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. అనంతరం సీడీపీవోలను కలెక్టర్ సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా మహిళా శిశు సంక్షేమశాఖాధికారి రాజేశ్వరి, సఖి కోఆర్డినేటర్ సునీత, డీహెచ్‌డబ్ల్యూవో కోఆర్డినేటర్ శ్వేత, సీడీపీవోలు, అంగన్‌వాడీ టీచర్లు, మహిళలు పాల్గొన్నారు.

వైభవంగా విగ్రహ ప్రతిష్ఠ

పెద్దకొత్తపల్లి, మార్చి 7: మండల కేంద్రంలోని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మూడు రోజులపాటు వాసవీ కన్యకాపరమేశ్వరి ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు వాసవీమాత విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాలు నిర్వ హించారు. అనంతరం వాసవీమాతను బీజేపీ జిల్లా అధ్యక్షుడు సుధాకర్‌రావు, కాంగ్రెస్ నాయకులు నర్సింహ, మాజీ సర్పంచులు వెంకటేశ్వర్‌రెడ్డి, సత్యం, కురుమూర్తి, నర్సింహులు దర్శించుకొని పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారిని ఊరేగించారు. కార్యక్ర మంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు పోల చంద్రమౌళి, ఉపాధ్యక్షుడు సోమిశెట్టి రాజశేఖర్, కిశోర్‌కుమార్ పాల్గొన్నారు.

జాతీయస్థాయిలో ద్వితీయ ర్యాంక్

పెంట్లవెల్లి, మార్చి 7 : మండల కేంద్రానికి చెందిన విద్యార్థిని బత్తిని శ్రీనిధి దీపిక చిల్డ్రన్ లీగ్ (డీసీఎల్) స్కాలర్‌షిప్ పరీక్షలో జాతీయ స్థాయిలో ద్వితీయ ర్యాంక్ సాధించినట్లు మేరిమాత పాఠశాల ప్రిన్సిపాల్ జోబి జోసెఫ్ గురువారం విలేకరులకు తెలిపారు. మండల కేంద్రంలోని మేరిమాత పాఠశాలలో గతనెల 10వ తేదీన స్కాలర్‌షిప్ పరీక్ష నిర్వహించగా 1వ తరగతి చదువుతున్న విద్యార్థిని శ్రీనిధి ఉత్తమ ప్రతిభ కనబరిచినట్లు తెలిపారు.

విజేతలకు బహుమతులు ప్రదానం

కొల్లాపూర్, మార్చి 7: క్లాస్‌మేట్ క్లబ్ ఆధ్వర్యంలో పట్టణంలోని గోమతి గ్రామర్ స్కూల్‌లో 6,7,8,9 తరగతులు చదువుతున్న విద్యార్థులకు జనరల్ నాలెడ్జ్ పరీక్ష గురువారం నిర్వహించారు. కార్యక్రమంలో క్లబ్ నియోజకవర్గ అధ్యక్షుడు శంకర్‌గౌడ్, ఉపాధ్యక్షులు రాయుడు, ప్రధాన కార్యదర్శి మహేశ్, కోశాధికారి రాంప్రసాద్, పాఠశాల కరస్పాండెంట్ శ్రీధర్‌గౌడ్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉమా మహేశ్వరంలో శివరాత్రికి ఏర్పాట్లు

అచ్చంపేటరూరల్, మార్చి 7: ఉమా మహేశ్వరాలయంలో శివరాత్రి ఉత్సవానికి భక్తుల కోసం ఏర్పాట్లు చేసినట్లు చైర్మన్ కందురు సుధాకర్,ఈవో శ్రీనివాసరావు తెలిపారు. శుక్రవారం కల్యాణం చేయదలచిన దాతలు రూ.2,516 చెల్లించి వారి గోత్రనామాలు నమోదు చేసుకోవాలని తెలిపారు.

బ్రహ్మోత్సవాల పోస్టర్ విడుదల

అమ్రాబాద్, మార్చి 7: పదర మండలంలోని రాయలగండి లక్ష్మీచెన్నకేశవస్వామి జాతర బ్రహ్మోత్సవాల పోస్టర్‌ను అమ్రాబాద్ మండల జెడ్పీటీసీ అనురాధ గురువారం విడుదల చేశారు. కార్యక్రమంలో రాయలగండి దేవస్థాన కమిటీ అధ్యక్షుడు నరహరి, సభ్యులు నాసరయ్య, రామకోటి, దివాకర్, లింగం, జనార్దన్, సహదేవ్, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

మహిళలు అన్నిరంగాల్లో ముందుండాలి

- పలువురు మహిళలకు సన్మానం

మాట్లాడుతున్నచైర్మన్,ప్రిన్సిపాల్ జిల్లా సెషన్స్ జడ్జి రాజేశ్‌బాబు

నాగర్‌కర్నూల్‌టౌన్, మార్చి 7 : పట్టణంలోని కోర్టు ప్రాంగణంలో మహిళా దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ అండ్ ప్రిన్సిపాల్ జిల్లా సెషన్స్ జడ్జి రాజేశ్‌బాబు మాట్లాడుతూ మహిళ అనేక రూపాలుగా సమాజానికి సేవనంది స్తూ సమాజ హితం కోసం నిరంతరం శ్ర మిస్తుందని, అలాంటి దినోత్సవం పురస్కరించుకొని వారి సేవలను కొనియాడుతూ శుభాకాంక్షలు తెలిపారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలన్నారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని పలు రంగాల్లో సేవలందిస్తున్న మహిళలను కోర్టు మహిళా సిబ్బందిని, న్యాయ మూర్తులను శాలువా, మెమెంటోలతో సన్మానించారు. కార్యక్రమంలో అదనపు జూనియర్ సివిల్ జడ్జి శ్రీనిధి, జూనియర్ సివిల్ జడ్జి మమత, ఎక్సైజ్ సూపరింటెండెంట్ గాయత్రి, బార్ కౌన్సిల్ ప్రెసిడెంట్ రఘునాథరావు, న్యాయవాదులు, అధ్యాపకులు, పోలీసు అధికారులు ఉన్నారు.

వెల్దండలో..

వెల్దండ, మార్చి 7 : మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని వెల్దండ ఎంపీడీవో సత్యపాల్‌రెడ్డి అన్నారు. వెల్దండ మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముగ్గుల పోటీల్లో గెలుపొందిన విజేతలకు ఎంపీడీవో బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఏపీఎం రాములునాయక్, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు, సభ్యులు, సీసీలు తదితరులు పాల్గొన్నారు.

ఓటరు నమోదుపై అవగాహన

పెద్దకొత్తపల్లి, మార్చి 7: మండలకేంద్రంలోని మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. అనంతరం ఏపీఎం అరుణ ఓటరు నమోదుపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మహిళా సంఘాల సభ్యులు ఇందిర, మమత తదితరులు పాల్గొన్నారు.

పెంట్లవెల్లి మండలంలో..

పెంట్లవెల్లి, మార్చి 7 : మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఐసీడీఎస్, మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. అనంతరం విజేతలకు తాసీల్దార్ హిమ బిందు, ఎంపీడీవో ప్రసన్న కుమారి బహుమతులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ దుర్గ, ఏపీఎం గౌస్, మహిళా సమాఖ్య సభ్యులు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశ కార్యకర్తలు ఉన్నారు.

తొడుగులతో నాణ్యమైన మామిడి

- మామిడిచెట్లపై కాయలకు ప్లాస్టిక్ కవర్లు తొడుగుతున్న రైతులు
- చీడపీడల నుంచి రక్షణ, దెబ్బ తినకుండా ఉండేందుకే..
- కవర్లు తొడిగిన పండ్లకు మార్కెట్‌లో డిమాండ్
- సబ్సిడీ కవర్ల కోసం రైతుల పాట్లు

కొల్లాపూర్ పరిసర ప్రాంతాల్లో మామిడి కాయలకుతొ డిగినకవర్లు

మామిడికాయలకుకవర్లు ఎలా తొడగాలోరై తులకు చూయిస్తున్న ఉద్యానవనశా ఖఅధి కారులు

కొల్లాపూర్ రూరల్, మార్చి 7: కొల్లాపూర్ మామిడి పండ్లకు దేశవిదేశాల్లో ప్రత్యేకమైన గుర్తింపు ఉంది. మామిడి పండ్లు దెబ్బతినకుండా, జీడితో జిడ్డుగా కనిపించకుండా ఉంటే వాటికి మరింత డిమాండ్ లభిస్తుంది. దీన్ని దృష్టిలో ఉంచుకుని స్థానికంగా మామిడి రైతులు మామిడిచెట్లకు కాయలు నిమ్మకాయ పరిమాణంలో ఉన్నప్పుడే ప్లాస్టిక్ కవర్లు తొడుగుతున్నారు. దీనివల్ల కాయలకు ఈదురుగాలులు, వాన, చీడపీడల నుంచి రక్షణ లభించి, నాణ్యమైన కాయలు చేతికొస్తున్నాయి. 60 రోజుల తర్వాత కూడా మామిడికాయలు ఎలాంటి మచ్చలు లేకుండా బంగారురంగులో నిగనిగలాడుతున్నాయి. కాయలు దెబ్బతినే అవకాశం లేకపోవడం వల్ల రైతులు ఈ పద్ధతిపై శ్రద్ధ చూపుతున్నారు.

కొల్లాపూర్ పరిసర ప్రాంతాల్లో దాదాపు 35వేల హెక్టార్లలో మామిడి పంటలు సాగవుతున్నాయి. సగటున ఎకరా తోటలో రెండు టన్నుల వరకు దిగుబడి వస్తుంది. కానీ రెండు, మూడేళ్లుగా కొల్లాపూర్ ప్రాంతంలో మామిడి దిగుబడి తగ్గుతూ వస్తోంది. ఈ పరిస్థితుల్లోనే దిగుబడి తగ్గినప్పటికీ కవర్లు కట్టిన మామిడిపండ్లు అధిక ధర రావడం మామిడి రైతుకు కలిసివస్తోంది. కొంత ఊరట లభిస్తోంది. కవర్లు కట్టని రైతులు మాత్రం నష్టాల పాలవుతున్నారు. ప్రస్తుతం మార్కెట్‌లో ఒక టన్ను మామిడికాయలు రూ.70వేల నుంచి రూ.లక్ష వరకు ధర పలుకుతున్నాయి. అదే కవర్లు కట్టిన మామిడి కాయలు టన్నుకు రూ.1.50 నుంచి రూ.2లక్షల వరకు డిమాండ్ ఉంది.

కవర్ల కోసం రైతుల పాట్లు..

తమ తోటలో నాణ్యమైన మామిడి కాయలు పండించాలనే ఉద్దేశంతో కొల్లాపూర్ ప్రాంత రైతులు కవర్లు పెట్టేందుకు శ్రద్ధ చూపుతున్నారు. ఒక కవరుకు రవాణా ఖర్చులతో కలిపి రూ.3చెల్లించి కొనుగోలు చేస్తున్నారు. ఇప్పటికే పెట్టుబడి ఖర్చు పెరిగి ఇబ్బంది పడుతున్న మామిడి రైతుకు కవర్ల ఖర్చు అదనపు భారమే. పక్క రాష్ట్రంలో ప్రభుత్వం రైతులకు రూ.1సబ్సిడీపై అందిస్తున్నది.

ప్రభుత్వం సబ్సిడీ ఇవ్వడం లేదు..

మామిడి రైతులకు పక్క రాష్ట్రంలో కవర్లను ప్రభుత్వం సబ్సిడీ రూపంలో అందిస్తోంది. ఇక్కడ మాత్రం కవర్ల గురించి రైతులకు కనీస అవగాహన కూడా ప్రభుత్వం కల్పించలేదు. ఇప్పటికైనా ప్రభుత్వం మామిడి రైతులకు సబ్సిడీపై కవర్లను అందించాలి.

- మీనిగ సత్యనారాయణ, కుడికిళ్ల

విరివిగా స్వీప్ కార్యక్రమాలు నిర్వహించాలి

నాగర్‌కర్నూల్, మార్చి 7: యువ ఓటర్లను ప్రోత్సహించడానికి, తద్వారా రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో వందశాతం ఓటింగ్ సాధించడానికి భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలో వివిధ సిస్టమాటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్, ఎలక్టోరల్ పార్టిసిపేషన్(స్వీప్) కార్యకలాపాలను విరివిగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ ఉదయ్‌కుమార్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో రాష్ట్రస్థాయి స్వీప్ నోడల్ అధికారి భవాని శంకర్‌తో కలిసి స్వీప్ కార్యక్రమాలపై జిల్లాస్థాయి నోడల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. జిల్లాలోని నాలుగు నియోజకవర్గాల్లో నివాస సంక్షేమ సంఘాలకు కాలనీల్లో, బస్టాండ్లు, మాల్స్, థియేటర్స్, జనసమూహం ఉన్న ప్రదేశాల్లో కొత్త ఓటర్ల నమోదు, సవరణలు, ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ఓటు వేయడంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.

బీఎస్పీ, బీఆర్ఎస్ పాత్తును స్వాగతిస్తున్నాం

కల్వకుర్తి, మార్చి 7: పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్-బీఎస్పీ పొత్తును స్వాగతిస్తున్నామని బీఎస్పీ కల్వకుర్తి అసెంబ్లీ ఇన్‌చార్జి ఎట్టి ఆంజనేయులు అన్నారు. సెక్యూలరిజంను కాపాడేందుకు రెండు పార్టీలు ఒకే ఎజెండాతో ముందుకు సాగడం అభినందనీయమన్నారు. రానున్న ఎన్నికల్లో కలిసి పనిచేసి ఉమ్మడి అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని చెప్పారు. ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ తీసుకున్న నిర్ణయానికి తామందరం కట్టుబడి ఉన్నామని ప్రకటించారు.

ఓటరు అవగాహన ప్రతిజ్ఞ

కొల్లాపూర్‌లో ప్రతిజ్ఞ చేయిస్తున్న ఆర్డీవో నాగరాజు, తాసీల్దార్ శ్రీకాంత్

కొల్లాపూర్,మార్చి 7: అంతర్జాతీయ మహిళాదినోత్సవం సందర్భంగా డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో ఓటరు అవగాహన, రంగోళి కార్యక్రమం గురువారం రెవెన్యూ డివిజినల్ కార్యాలయం ఆవరణలో నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు వేసిన ముగ్గులను ఆర్డీవో నాగరాజు, తాసీల్దార్ శ్రీకాంత్, డీపీఎం సుధాకర్, నర్సింహ పరిశీలించారు.అనంతరం మహిళలతో వారు ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో మెప్మా సిబ్బంది, వెలుగు ఏపీఎం తిరుపతయ్యయాదవ్, సీఆర్‌పీలు, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు పాల్గొన్నారు.

రికార్డులను పరిశీలించిన డీఎస్పీ

పెద్దకొత్తపల్లి, మార్చి 7: మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో గురువారం డీఎస్పీ శ్రీనివాస్‌యాదవ్ రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా కేసుల నమోదు, గతంలో జరిగిన కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడే వారిపై కఠినంగా వ్యవహరించాలని సూచించారు. ఆయనతోపాటు ఎస్సై సతీశ్ ఉన్నారు.

ఆలయానికి నాగపడిగెల వితరణ

కొల్లాపూర్ రూరల్, మార్చి 7 : మండలంలోని సోమశిలలోని ప్రముఖ శివాలయం లలితాసోమేశ్వర ఆలయానికి హైదరాబాద్‌కు చెందిన దాతలు గాయత్రి, అశోక్‌రెడ్డి, వైష్ణవి, త్రిభువన్‌రెడ్డి, శ్రీలత, సతీశ్‌రెడ్డి, శివాని, రాజశేఖర్ రెడ్డి గురువారం రెండు నాగపడిగెలను ఆలయ కమిటీ చైర్మన్ గోవిందర్‌రెడ్డికి అందజేశారు. కార్యక్రమంలో విద్యాకమిటీ చైర్మన్ బోయ నర్సింహ, ఆలయ కమిటీ సభ్యులు రామకృష్ణ, రామ్మోహన్ పాల్గొన్నారు.

డబ్బులు చెల్లిస్తేనే లెప్రసీ సర్వే చేస్తాం

బిజినేపల్లి, మార్చి 7: గతంలో నిర్వహించిన లెప్రసీ సర్వే డబ్బులు వెంటనే చెల్లించాలని ఆశవర్కర్ల యూనియన్ సభ్యులు కోరారు. ఈ మేరకు గురువారం పాలెం మెడికల్ ఆఫీసర్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో శశికళ, వరలక్ష్మి, సమీన్, జయమ్మ, పార్వతి, కృష్ణవేణి, శ్రీదేవి తదితరులు ఉన్నారు.

ఫర్టిలైజర్ దుకాణాన్ని తనిఖీ చేసిన ఏవో

తిమ్మాజిపే